# National Road Saftey Month (NRSM) at AIIMS Bibinagar



రాచకొండ కమిషనరేట్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ మనోహర్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా

## రోడ్డు భద్రత సమష్టి బాధ్యత: ఎయిమ్స్ డైరెక్టర్

**బీబీనగర్, న్యూస్‌టుడే:** రోడ్డు భద్రత సమష్టి బాధ్యతని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. ఎయిమ్స్ ఆర్థోపెడిక్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ రహదారి భద్రతా ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రతా నియమావళిపై క్విజ్ పోటీలు నిర్వహించారు. అధ్యాపకులు సహా, నర్సింగ్ విద్యార్థులు మొత్తం 34 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. ఎయిమ్స్ ఆస్పత్రికి వచ్చిన వారికి రోడ్డుభద్రతా నియమావళికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. రాచకొండ కమిషనరేట్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు సమీప ఆస్పత్రులకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో భువనగిరి ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్‌రెడ్డి, ఆర్థోపెడిక్ విభాగాధిపతి మహేశ్వర్‌రెడ్డి, ఎయిమ్స్ డీన్ నితిన్‌అశోక్ జాన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కల్యాణి సూర్య ధనలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్ వర్గీస్, ఎయిమ్స్ మైక్రోబయాలజీ విభాగం అదనపు ప్రొఫెసర్, పీఆర్వో డాక్టర్ శ్యామల అయ్యర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంత్, బీబీనగర్ సీఐ ప్రభార్‌రెడ్డి, ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

తెలంగాణ చేతనం
www.telanganachethanam.com
22 Feb 2025 - Page 3

# బీబీనగర్ ఎయిమ్స్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**బీబీనగర్ (తెలంగాణ చేతనం)**

ప్రతి ఒక్కరూ రోడ్డుపై వచ్చిన తర్వాత పాటించాల్సిన నియమ నిబంధనలను తెలుసుకోవాలని, భద్రతగా ఉండాలంటే బాధ్యతాయుతంగా ఉండాలని, హెవీ వెహికల్స్, ఫోర్ వీలర్స్, టూ వీలర్స్ డ్రైవర్లు వాహనాలు నడిపే విధానంపై పూర్తిగా అవగాహన ఉండాలని, పాదాచారులకు, సైక్లిస్టులకు అనుగుణంగా రోడ్డుపై ప్రయాణం కొనసాగించాలని తెలియజేశారు బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా. ఈ మేరకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై క్విజ్ పోటీలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా కే మనోహర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రోడ్ సేఫ్టీ రాచకొండ పోలీస్ కమిషనరేట్, ఎం ప్రభాకర్ రెడ్డి ఏసీపీ ట్రాఫిక్ భువనగిరి, ఎయిమ్స్ బీబీనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, అఫీషియెటింగ్ డీన్ అకాడమిక్స్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, అఫీషియెటింగ్ మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ కళ్యాణి సూర్య ధనలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్ పి వర్గీస్, డాక్టర్ ఆర్ శ్యామల, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులు, ఫ్యాకల్టీ మెడికల్ నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొనగా విద్యార్థులతో మొత్తం 34 జట్లు పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం బీబీ నగర్ ఎయిమ్స్ హాస్పిటల్ కి వచ్చిన రోగులకు, అటెండర్ లకు కరపత్రాలను పంపిణీ చేసి రోడ్డు భద్రతలపై అవగాహన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది డ్రైవర్లు, పాదాచారులు సమిష్టి బాధ్యత అని.. ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాచకొండ పోలీస్ కమిషనరేట్ రోడ్ సేఫ్టీ డిప్యూటీ కమిషనర్ కే మనోహర్ కు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఇతరులు ప్రేక్షక పాత్ర వహించకుండా క్షతగాత్రులకు చికిత్స అందించే విషయంలో సహాయపడితే ప్రోత్సాహకాలు ఉంటాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు.





# ఎయిమ్స్‌లో కార్యశాల

బీబీనగర్, న్యూస్‌టుడే: ఆరోగ్య సంరక్షణ పరిశోధనలను మరింత మెరుగుపరిచేందుకు భారత ఆరోగ్య పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో బీబీనగర్ ఎయిమ్స్‌లో నాలుగురోజుల వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. సిస్టమేటిక్ రివ్యూస్ అండ్ నెట్ వర్కింగ్ సపోర్ట్ ఇన్ హెల్త్ కింద నిర్వహించే సదస్సులకు డీహెచ్‌ఆర్ నిధులు సమకూరుస్తుంది. బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ బాటియా సారథ్యంలో నిర్వహించే ఈ సదస్సుకు పలువురు వైద్యులు, దంత వైద్యులు, నర్సులు, వైద్యశాస్త్ర నేపథ్యమున్న నిపుణులు సహా 30 మంది హాజరయ్యారు. శాస్త్రవేత డాక్టర్ వికాస్ ధికవ్ వర్క్‌షాప్ లక్ష్యాలను వివరించారు.



హాజరైన ప్రతినిధులు

ఆరోగ్య రంగంలో నాణ్యమైన పరిశోధనల ఆవశ్యకతను ఎయిమ్స్ పరిశోధన విభాగం డీన్ డాక్టర్ సంగీతా సంపత్ వివరించారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో అధిక నాణ్యత గల క్లినికల్ మార్గదర్శకాలు, పరిశోధనల అభివృద్ధికి ఈ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. సదస్సులో ఎయిమ్స్‌కు చెందిన పలు విభాగాల వైద్య నిపుణులు పాల్గొన్నారు.

సాక్షి

# రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన



రాచకొండ పోలీసు డిప్యూటీ కమిషనర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

**బీబీనగర్ :** మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్యకళాశాల, నర్సింగ్ విద్యార్థులకు ఆర్థోపెడిక్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రాచకొండ పోలీసులు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీసు డిప్యూటీ కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ.. వాహనదారులు సురక్షితమైన డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని, ట్రాఫిక్ రూల్స్‌ను విధిగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి సహకరించాలన్నారు. అంతకుముందు మెడికల్, నర్సింగ్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్‌భాటియా, డీన్ రాహుల్‌నారంగ్, అభిషేక్ ఆరోరా, బిపిన్ వర్గీస్ తదితరులు పాల్గొన్నారు.

22/02/2025 | Yadadri(Yadadri District) | Page : 9
Source : https://epaper.sakshi.com/

వార్త

22 Feb 2025 - Page 5

# రోడ్డు భద్రత.. సమిష్టి బాధ్యత

*బీబీనగర్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*



రోడ్డు భద్రత అనేది ఒక సమిష్టి బాధ్యతగా భావించాలని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల భాగంగా ఎయిమ్స్ ఆర్థోపెడిక్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రచారంలో భాగంగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై 34 జట్లకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి విచ్చేసిన రోగులకు రోడ్డు భద్రత పై ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేశారు. టి టి ఐ శిక్షణ బోధన సంస్థ, భువనగిరి, బీబీనగర్ ట్రాఫిక్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో భద్రత పై వీడియోలను ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ కే. మనోహర్, రాచకొండ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి ఎం. ప్రభాకర్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీఐ ప్రభాకర్ రెడ్డి ట్రాఫిక్ సిఐ మధుసూదన్, ఎస్సై రమేష్, ఎయిమ్స్ అఫిషేయేటింగ్ డి. డాక్టర్ నితిన్ అశోక్ జాన్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణి సూర్య ధనలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్ పి. వర్గీస్, మైక్రో బయాలజీ విభాగం అదనపు ప్రొఫెసర్ పిఆర్ఓ డాక్టర్ ఆర్. శ్యామల, ఎఫ్ఎమ్టి విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి తో పాటు పోలీసు అధికారులు, అధ్యాపకులు, వైద్య, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.